పత్రికాప్రకటన కాకినాడ జనవరి 18, 2020.

జిల్లాలో రోడ్డు ప్రమాదాలు నివారణకు తగిన విధంగా అవగాహన కార్యక్రమాలు చేపడుతున్నట్లు కలక్టర్ డి.మురళీధర్ రెడ్డి తెలిపారు. శనివారం తన కార్యాలయ సమావేశపు మందిరంలో 31వ రహదారి భద్రత వారోత్సవాలు సంబంధించిన యువశక్తితో మార్పు అనే స్లోగన్ తో తయారుచేసిన పోస్టరును విడుదల చేసారు. ఈ సందర్భంగా కలక్టరు మాట్లాడుతూ ప్రమాదాలు తగ్గించేందుకు ప్రతి ఒక్కరు బాధ్యతగా వ్యవహరించాలని, వాహనాలు నడిపేవారు రోడ్డు నిబంధనలు పాటించాలన్నారు. ఇప్పటికే రహదారి ప్రమాదాలు తగ్గించే విధంగా చేపట్టిన కార్యక్రమాలు సత్ఫలితాలు ఇస్తున్నాయని వీటిని మరింతగా అమలు జరిపి రోడ్డు ప్రమాదాల నివారణకు కృషి చేస్తున్నట్లు కలక్టర్ డి.మురళీధర్ రెడ్డి తెలిపారు.

డిప్యూటీ ట్రాన్స్ పోర్టు కమీషనర్ సిహెచ్.ప్రతాప్ మాట్లాడుతూ దేశంలో జరుగుతున్న ప్రమాదాలు, రాష్ట్రంలోను, జిల్లాలో జరుగుతున్న ప్రమాదాలను వివరాలను వివరిస్తూ రహదారి భద్రత వారోత్సవాలవలన మరింతగా ప్రమాదాలను తగ్గించవచ్చని తెలిపారు. ఈ సందర్భంగా కాకినాడ జిల్లా ఐటిఐలో డ్రైవర్లకు, విద్యార్థులకు ప్రదమ చికిత్సపై అవగాహన కల్పించడం జరిగిదని ప్రతాప్ తెలిపారు.

ఈ కార్యక్రమంలో మోటారు ఇన్ స్పెక్టర్లు జి.వి.నరసింహరావు, ఆర్.సురేష్, ఆర్.రాజేంద్రప్రసాద్, వి.పద్మకర్, హరినాధరెడ్డి, ఇతర మోటారు ఇన్ స్పెక్టర్లు పాల్గొన్నారు.

( సమాచార శాఖచే జారీ)